క్లుప్తంగా

30న సీపీఐ బహిరంగ సభ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చివ్వెంల : నల్లగొండలో డిసెంబర్ 30న జరిగే సీపీఐ 100 సంవత్సరాల బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ చివ్వెంల మండల కార్యదర్శి కమ్మంపాటి రాము పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారంలో సీపీఐ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేగటి లింగయ్య, కమ్మంపాటి రామలింగం, పొదిల లింగయ్య, వెంకటమ్మ, ఐతరాజు లింగయ్య, సత్తెమ్మ, వెంకట్‌రామ్ పాల్గొన్నారు.

కేటీఆర్‌పై అక్రమ కేసు హేయమైన చర్య

తుంగతుర్తి : ఈ-ఫార్ములా కారు రేసింగ్ ప్రోగ్రాంలో అవినీతికి పాల్పడాడని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ మీద ఆరోపణలు చేస్తూ ఏసీబీ అక్రమ కేసు నమోదు చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్‌పై కేసును వెంటనే తొలగించాలని అన్నారు. సమావేశంలో గాజుల యాదగిరి, తునికి సాయిలు, శ్రీను పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న భిక్షపతి

నూతనకల్ : జనవరి 27న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘం సాంస్కృతిక విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గంటా భిక్షపతి కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న పర్యవేక్షణలో నిర్వహించే కవాతుకు ప్రతి గ్రామం నుంచి డప్పు కళాకారులు, కళాకారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక విభాగం మండల కమిటీని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి మధుసూదన్, ఆకారపు ఉపేందర్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇరుగు వెంకన్న, ఉపాధ్యక్షులుగా వినీత్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకన్న, సహాయ కార్యదర్శిగా గంటా నరేష్, కోశాధికారిగా బత్తుల లక్ష్మణ్‌తోపాటు మరికొంత మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నకిరేకంటి వెంకన్న, కాటేపాక దేవకుమార్, నకిరేకంటి చిరంజీవి పాల్గొన్నారు.

డీసీఎం బోల్తా

నాగారం : కోళ్ల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటన నాగారం శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. మహబూబాబాద్ నుంచి తుంగతుర్తి మీదుగా వరంగల్‌కు వెళ్తున్న కోళ్ల డీసీఎం గురువారం తెల్లవారు జామున పొగమంచు కారణంగా నాగారం గ్రామ శివారులో అదుపుతప్పి బోల్తా పడింది. డీసీఎం డ్రైవర్‌తోపాటు వాహనంలో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. సుమారు 200 కోళ్లు మృతి చెందాయి.

ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను కలిగి ఉండాలి



జాజిరెడ్డిగూడెంలో కేక్ కట్ చేస్తున్న జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను కలిగి ఉండాలని పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు పాస్టర్ కేలోతు చంద్రశేఖర్ కోరారు. జాజిరెడ్డిగూడెంలోని షారును ప్రార్థన మందిరంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దామోదర్‌పాల్, నియోజకవర్గ కోశాధికారి కోట యాకోబు, ఆర్. దానియేలు, జీవరత్నం, ఎం. ఎజ్రా, భిక్షమయ్య, మాణిక్యం, పవన్, అబ్రహం, బాలస్వామి పాల్గొన్నారు.

మృతుడికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ నాయకుడు రింగు బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో గురువారం అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు బందెల అర్వపల్లి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కోఆర్డినేటర్ పగిడిమర్రి రామ్మూర్తి, జిల్లా అధ్యక్షుడు దాసరి భిక్షం, నియోజకవర్గ అధ్యక్షుడు బందెల రామకృష్ణ, సామాజిక కార్యకర్త మర్రిపల్లి సురేష్, చెంచల లక్ష్మీనారాయణ ఉన్నారు.

నిధుల్లో జాప్యం.. పనులకు ఆటంకం

- అర్వపల్లిలోని పాఠశాలల్లో పూర్తికాని మన ఊరు – మనబడి పనులు



అర్వపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు గది, వంటగదులు



అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో వినియోగంలోకి రాని టాయిలెట్లు

అర్వపల్లి : కనీస వసతులు కొరవడిన ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం మన ఊరు- మన బడి పథకాన్ని ప్రవేశపెట్టింది. అప్పట్లో మొదటి విడతగా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి పనులను చేపట్టారు. అందులో భాగంగా అర్వపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఎంఎంఎంబీ, ఎస్ఆర్ఈజీఎస్ పథకాల ద్వారా సుమారు రూ.80 లక్షలతో 2022లో పనులు ప్రారంభించారు. అదనపు గదులు, వంటగదులు, టాయిలెట్ల నిర్మాణాలు చేపట్టారు. కానీ నిధులు సకాలంలో విడుదల కాక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి.

బిల్లుల కోసం ఎదురుచూపు..

మన ఊరు – మన బడి పథకం పనులు పూర్తి కావస్తున్నప్పటికీ బిల్లులు సకాలంలో రాక కొన్ని చిన్న చిన్న పనులు నిలిచిపోయాయి. అర్వపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో అదనపుగది, వంటగదుల నిర్మాణాలకు సంబంధించి కొన్ని చిన్నచిన్న పనులు ఆగాయి. అలాగే టాయిలెట్ల నిర్మాణ పనులు కూడా పూర్తి కావాల్సి ఉంది. జెడ్పీహెచ్ఎస్‌లో డైనింగ్ హాల్ నిర్మాణం పనులు పూర్తి కాక 350 మంది పిల్లలు నిత్యం చెట్ల కిందనే కూర్చొని భోజనం చేస్తున్నారు. వెంటనే బకాయి బిల్లులను విడుదల చేసి పనులను పూర్తిచేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

రెండేళ్లుగా బిల్లులు ఆగాయి

అర్వపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో అదనపు గది నిర్మాణం చేయించాను. ఇంకా రూ.2లక్షల వరకు బిల్లు రావాల్సి ఉంది. అదనపు గది నిర్మాణంలో చిన్నచిన్న పనులు ఆగాయి.

– కట్టెల మల్లేష్, ఎస్ఎంసీ, మాజీ చైర్మన్

రూ.5లక్షలకు పైగా రావాలి

అర్వపల్లిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మన ఊరు–మనబడి పథకం కింద వివిధ పనులు చేయించాను. ఇంకా రూ.5లక్షల పైగానే బిల్లులు రావాల్సి ఉంది. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయించినప్పటికీ ఏడాదిన్నర నుంచి బిల్లులు రావడంలేదు.

– బైరబోయిన సునీతరామలింగయ్య, మాజీ సర్పంచ్

సీసీ రోడ్డు పనులు పూర్తి చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

భానుపురి : అంబేడ్కర్ నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ ప్రధాన గేటు ఎదురుగా 14 నెలల క్రితం శంకుస్థాపన చేసి వదిలేసిన సీసీ రోడ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. 17వ వార్డు అంబేడ్కర్ నగర్‌లో అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు నిర్మాణాన్ని సీపీఎం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2023లో అప్పటి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని అన్నారు. కానీ నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి శిరంశెట్టి రామారావు, సీపీఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి, శాఖ కార్యదర్శి శిరంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీఓ వెంకటేశ్వరరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి కనీస వేతనం రూ. 26వేలు అమలుచేయాలన్నారు. పదవీ విరమణ అనంతరం రూ. 10లక్షలు అందజేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై నిర్ణయం తీసుకోకుంటే ఈ నెల 27, 28 తేదీల్లో టోకెన్ సమ్మె చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు నకిరేకంటి నర్సయ్య, శ్రావణ్, గోపయ్య, రవి, ఎల్లమ్మ, సత్తెమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు



అర్వపల్లిలో అరెస్టయిన నాయకులు

అర్వపల్లి : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న జాజిరెడ్డిగూడెం మండలంలోని మాల మహానాడు నాయకులను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి రెంటాల కరుణకుమార్, మాల మహా వారియర్స్ జిల్లా అధ్యక్షుడు గండమల్ల యల్లయ్య, పగిడిమర్రి శేఖర్, సోమయ్య, శ్రీరాములు, ప్రవీణ్, భిక్షం, మహేష్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గురువారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు మాల మహానాడు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సూర్యాపేట జిల్లా కోకన్వీనర్ కట్ట యాకూబ్, శేఖర్, సందీప్, జాని, అన్వర్, ప్రభుదాస్, సాల్‌మోన్, బాబు, జీవరత్నం ఉన్నారు.

మద్దిరాల : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ నిరసనలకు పిలుపు ఇవ్వడంతో గురువారం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాలమహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాల మహానాడు గ్రామశాఖ అధ్యక్షుడు బూర్గుల భాను, నాగెల్లి శ్రవణ్‌కుమార్, నాగెల్లి రామనర్సయ్య, పెరమాళ్ల పూర్ణచందర్, ఎడ్ల పవన్‌కుమార్, ఈర్జాల సుధాకర్, ఈర్జాల కిరణ్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్(ఎస్) : అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాల మహానాడు నాయకులను ఆత్మకూరు పోలీసులు అడ్డుకొని బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. అక్రమ అరెస్టులతో మాలమహానాడు ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరన్నారు. బైండోవర్ అయిన వారిలో మాల మహానాడు సూర్యాపేట జిల్లా కార్యదర్శి గంపల కరుణాకర్, గంపల నారాయణ, గంపల లింగయ్య, పురం రాజు, గంపల నగేష్, గంపల బాలు, గంపల సుందర్, గంపల మహేష్, మండల కన్వీనర్ గోనే సాగర్, సాకని సైదులు తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న రాంబాబు

భానుపురి : రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు ప్రభుత్వాల నుంచి ఎలాంటి ప్రయోజనం పొందడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో ఆటో కార్మికులు ఆదాయం కోల్పోయారని, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు సట్టు యాదగిరి, వి. సాయి కుమార్, బచ్చలకూరి స్వరాజ్యం, వట్టె యర్రయ్య, నీలా రామ్మూర్తి, జూలకంటి కిషోర్ కుమార్, వజ్జె సైదయ్య తదితరులు పాలొన్నారు.

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై రైతులకు అవగాహన



మాట్లాడుతున్న కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్

పెన్‌పహాడ్ : అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి. ఆదర్శ్ గురువారం రైతులకు అవగాహన కల్పించారు. అనాజీపురం గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నూతనకల్ : తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డిని మండల సెర్ప్, ఐకేపీ అధికారులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమణాకర్, సీసీలు సరస్వతి, ముత్తయ్య, గీత, ఉదయ్‌కిరణ్, శైలజ, జ్యోతి, సత్తయ్య, మమత, భాగ్యలక్ష్మి, సునీత, అనసూర్య, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



చింతలకుంట తండాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించి అమలు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చింతలకుంట తండాలో సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సామేల్ ఫ్లెక్సీకి గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్, జమ్మిలాల్, సుంకరి జనార్దన్, కందుకూరి అంబేడ్కర్, భూక్యా కుమార్, హీరూనాయక్, భాస్కర్, కిష్టునాయక్, లక్ష్మణ్, లింగయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నషా ముక్త్ భారత్ పోస్టర్ల ఆవిష్కరణ



తిరుమలగిరి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో నషా ముక్త్ భారత్‌కు సంబంధించిన పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, సూపర్‌వైజర్ కందుకూరి మంగమ్మ, టీచర్ సోమయ్య, అంగన్వాడీ టీచర్లు శోభ, ఫరీదా, ప్రఫుల్లారాణి, జ్యోతి, అరుణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మద్దిరాల : విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ వీరన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్(డ్రగ్స్ నిర్మూలన) కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మత్తుపదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తండు వెంకటనారాయణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎండీ.కైరున్నిసా, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, అచ్చమ్మ, విజయలక్ష్మి, అంజలి, అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

పెన్‌పహాడ్ : సమాజంలో మాదకద్రవ్యాలు ఎంతో ప్రమాదకరమని, వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ఏపీఓ రవి, సూపర్‌వైజర్లు స్వప్న, హనీఫా, అంగన్‌వాడీ టీచర్లు ఊర్మిళ, విజయ పాల్గొన్నారు.



మద్దిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



పెన్‌పహాడ్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

గోరెంట్ల పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత



ప్రధానోపాధ్యాయురాలుకు ప్రింటర్‌ను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మద్దిరాల : చదువుకున్న పాఠశాలపై మమకారంతో గోరెంట్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1991-1996 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాలకు రూ.25వేల విలువైన సామగ్రిని అందించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షరీఫ్ ఉన్నీషా బేగానికి కుర్చీలు, ప్రింటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పులుసు శ్రీను, ఎడ్ల శ్రీను, కాడబోయిన మల్లయ్య, అనురాధ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి జాతరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



నివాళులర్పిస్తున్న డాక్టర్ బోయలపల్లి రేఖ

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల (జాతర) సందర్భంగా సాయిని శేషు జ్ఞాపకార్థం రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ తెలిపారు. అర్వపల్లికి చెందిన రేఖ చారిటబుల్ ఫౌండేషన్ సభ్యుడు సాయిని శేషు అకాల మరణం చెందడంతో గురువారం శేషు చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. మృతుడి కుటుంబీకులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, మాజీ ఎంపీటీసీ కుంభం మధుకళ్యాణి, కోటిప్రసాద్, సాయిని మనోహర్, వినయ్, నాని, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల్లో ఆనందం కోసమే..

తుంగతుర్తి : రైతుల కళ్లలో ఆనందం నింపడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చారని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌లోని లోపాలను సరిదిద్దుతూ నూతన చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. సామాన్యుల భూ పరిరక్షణకు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమావేశంలో రాంబాబు, మల్లేష్ పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



తిరుమలగిరి : అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం చేస్తున్న నాయకులు



భానుపురి : నల్లాలబావి సెంటర్‌లో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



భానుపురి : పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు



చివ్వెంల : దిష్టి బొమ్మ దహనం చేస్తున్న మాలమహానాడు నాయకులు



తుంగతుర్తిలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను అవమాన పరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని సామాజిక కులాల ఐక్య వేదిక నాయకుడు కందుకూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం తిరుమలగిరిలో అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు మనువాద అహంకారానికి నిదర్శనమని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమనాయకులు ఉదయ్‌కుమార్, రవి, వెంకన్న, అన్వర్, ఉస్మాన్, శేఖర్, నరేష్, కృష్ణ, మల్లేష్, రాకేష్, నవీన్, శ్రీనివాస్, వినయ్, నాగరాజు పాల్గొన్నారు.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

భానుపురి : రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అహంకార పూరితమైన వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. గురువారం స్థానిక నల్లాలబావి సెంటర్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్ షా పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలని, కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పిండిగ నాగమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, లింగయ్య, కృష్ణారెడ్డి శ్రీలత, విగ్నేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

దేశద్రోహం కేసు నమోదు చేయాలి

బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని బహుజన సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెరుకు కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం సూర్యాపేట జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం రైతుబజారు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ స్టాలిన్, బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, మహిళా కన్వీనర్ భవాని, ఈసీ మెంబర్ బంటు సైదులుగౌడ్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు ప్రవీణ్, లక్ష్మణ్, అమర్‌నాథ్, పరశురాములు, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో మాలమహానాడు ఆధ్వర్యంలో ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు ఇట్టమళ్ల భిక్షం, కంచరదాస్ ఆనందరావు, బొప్పని అనిల్, పెరుమళ్ల దిలీప్, భాస్కర్, సుధీర్, అజయ్, ఇట్టమళ్ల విక్రమ్, ప్రవీణ్, యాకుబ్, బుజ్జి, బాబు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల రాంబాబు, రమేష్, రంజిత్, నవీన్, యాకన్న, అజయ్‌కుమార్, వెంకన్న, రాములు, జలేందర్, నాగయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : బీఆర్ అంబేడ్కర్‌ను అగౌరవపర్చిన కేంద్ర మంత్రి అమిత్‌షా పార్లమెంట్ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా దళిత సంఘాల జేఏసీ అధ్యక్షుడు చిప్పలపల్లి ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయనతోపాటు దళిత సంఘాల జేఏసీ నాయకులు చిప్పలపల్లి బాలస్వామి, శివ తదితరులు ఉన్నారు.

స్నేహితుల కుటుంబాలకు ఆర్థికసాయం



కాసర్లపహాడ్‌లో చెక్కు అందజేస్తున్న స్నేహితులు



నూతనకల్‌లో..

అర్వపల్లి : కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన డ్రైవర్ వేముల లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో లక్ష్మణ్ స్నేహితులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన తోటి స్నేహితులు మంచాల రామ్మూర్తి, మంచాల గోవర్ధన్, విష్ణుమూర్తి, వాక గోవర్ధన్, రాజబోయిన నరేష్, ఉయ్యాల రవిలు గురువారం మృతుడి కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలని కోరారు.

నూతనకల్ : మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి లక్ష్మయ్య ఇటీవల మృతిచెందారు. దీంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు బాధిత కుటుంబానికి చేయూత అందించేందుకు ముందుకువచ్చారు. మృతుడి కుటుంబానికి గురువారం రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చామకూరి శ్రీధర్, భీమిడి శుభాష్‌రెడ్డి, ఇమ్మారెడ్డి దయాకర్‌రెడ్డి, పొన్నం మురళీ, మేడిపల్లి అశోక్, ఇమ్మారెడ్డి మధుసూదన్‌రెడ్డి, యాస జ్యోతిశ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్యశిబిరం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని విద్యాభారతి పాఠశాలలో ఉషోదయ లేజర్ ఐ హాస్పిటల్ సిబ్బంది గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో 400 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. దృష్టిలోపం ఉన్నవారిని గుర్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, సిబ్బంది సంధ్య, దివ్య, రాజు, ప్రిన్సిపాల్ మల్లయ్య, వెంకటగోపాల్, రమేష్, సురేష్, హీరోజి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

అర్వపల్లి : తిమ్మాపురం, సూర్యనాయక్‌తండా, అర్వపల్లి తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం మండల పంచాయతీ అధికారి టి. గోపి పరిశీలించారు. వివరాలను ఎప్పటికప్పుడు ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, ఎన్యుమరేటర్ బి. సుధీర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గుడిపల్లి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.